

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

28 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# 2,3 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి






**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సోరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయం తో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించు కుంటూ, వారి సలహాలు సూచనలు తీసు కుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా, టి.ఎస్. ఎస్. పి.డి. సి.ఎల్. సి.యం. డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు

# సెంట్రల్ యూనివర్సిటీలో కుప్పకూలిన భవనం

- పడిపోయిన నిర్మాణంలో ఉన్న పరిపాలనా భవనం స్లాబ్
- గాయపడిన కార్మికుడిని ఆసుపత్రికి తరలింపు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలింది. పరిపాలన విభాగానికి నూతన భవన నిర్మాణం చేపట్టారు. గురు వారం సాయంత్ర ం అకస్మాత్తుగా స్లాబ్ కూలిపోవడంతో ఓ కార్మికుడికి గాయాలు అయ్యాయి . సమా చారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయాల పాలైన కార్మికుడిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయిందని ఇంజనీరింగ్ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి

# నిధులు సమకూరుస్తాం

- వీరనారీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్‌ను పరిరక్షించి పునరుద్ధరణ చేస్తాం
- యూనివర్సిటీ నూతన భవన నిర్మాణ ప్రదేశాలు, నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కావలసిన నిధులను సమకూరుస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ (కోటి ఉమెన్స్ కాలేజ్)ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షణ చేయడంతో పాటు పునరుద్ధరణ చేయడానికి కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. మహిళా విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండడానికి కావలసిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణ నమూనాలను తిలకించారు. ఇటీవల పునరుద్ధరణ చేసిన దర్బార్ మహల్ హెరిటేజ్ బిల్డింగును పరిశీలించారు. దర్బార్ మహల్ పై అంతస్తులో 1779 - 1947 మధ్య, హైదరాబాదులో పనిచేసిన 57 మంది బ్రిటిష్ రెసిడెంట్లకు సంబంధించిన చిత్రపటాలు, వారి పదవీ కాలంలో హైదరాబాద్ నగర రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సి కి సంబంధించిన చరిత్రను విజిటర్ మేనేజర్ సతీష్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నూతనంగా నిర్వహించే భవనాలకు సంబంధించి రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న గార్డెన్స్ లో పచ్చదనాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు అందరిని ఆకట్టుకునే విధంగా మూసిని అనుసంధానం చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రి కి చూపించారు. యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణం చేసే భవనాలు రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండాలని, ఆ విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్‌పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### ముఖ్యఅతిథి మార్కెట్ కమిటీ చైర్మన్ బి పరుశురాం రెడ్డి



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 27 (నవభూమి) ప్రతినిధి-** వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు శివ పార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ పల్లి మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ బి పరుశురాం రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## పేకాట రాయుళ్ళపై పోలీసుల దాడి-11 మంది అరెస్టు



**రామకృష్ణాపూర్-నవభూమి-** రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై బుధవారం పట్టణ పోలీసులు అస్మిక తనిఖీ నిర్వహించారు. పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రాత్రి సమయంలో తమ సిబ్బందితో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామం లోని ముత్యాల ప్రదీప్ అనే అతని ఇంట్లో కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించామని తెలిపారు. పేకాట ఆడుతున్న పదకొండు మంది పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి రూ. 38, 290/- రూపాయల నగదు, 4 మోటార్ సైకిల్ లు, ఒక కారు పదకొండు సెల్ పోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.

## డ్రైనేజీ దుర్గంధంతో ప్రజలు పరేషాన్

### నవభూమి కథనానికి స్పందన

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 27 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో పెరకవాడలో డ్రైనేజీ దుర్గంతో ప్రజలు పరేషాన్ అనే కథనానికి స్పందించిన అధికారులు పారిశుద్య కార్మికుల చేత పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి పూడికతీత తీయించి సానిటేషన్ చేయించారు. నవభూమి కథనానికి అధికారులు వెంటనే స్పందించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు





## ఈగల పెంట నుంచి అక్కమహాదేవి గుహలకు

## తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో బోట్ ప్రయాణం ఏర్పాటు

■ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ





**వీపనగండ్ల ఫిబ్రవరి 28 నవభూమి-** నాగర్ కర్నూలు జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం బ్యాక్ వాటర్ లో ఉన్న కొలువైన శివ భక్తురాలు కలిసి అక్కమహాదేవి గుహలను నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ సందర్శించారు.అక్క మహాదేవి గుహలు ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశం గా ప్రఖ్యాతి చెందినది అని ప్రతి ఏటా మహా శివరాత్రి మరియు ఉగాది పండుగలలో పెద్ద ఎత్తున్న భక్తులు ఇక్కడ కు వచ్చి అమ్మ వారిని దర్శించుకోవడం జరుగుతుంది అని అన్నారు.భక్తుల రాకపోకల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో టూరిజం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని అందులో భాగంగా ఈగలపెంట నుంచి అక్కమహాదేవి గుహలకు వెళ్ళి రావడానికి కృష్ణానది లో మూడు గంటల సమయం పడుతుందని టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఒక టికెట్ ధర పెద్దలకు 650/- రూపాయలు మరియు పిల్లలకు 520/- రూపాయలుగా నిర్ణయించడం జరిగింది అని శ్రీశైలం వెళ్ళే భక్తులు అందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.ఈ కార్యక్రమం లో బోటు ఇంచార్జి చిన్న, పర్యాటక శాఖ ఉద్యోగులు డేవిడ్,శ్రీను,పోలయ్య ఉన్నారు

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలకు ఎదగాలి

■ మండల బిజెపి అధ్యక్షుడు గంగులూరి ఆశి రెడ్డి





**మోమిన్ పేట ఫిబ్రవరి 27( నవభూమి ప్రతినిధి)-** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యున్నత శిఖరాలకు ఎదగాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గొంగులూరి ఆశి రెడ్డి పేర్కొన్నారు గురువారం మోమిన్ పేట మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో 2024 సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సంపాదించిన బాల బాలికలకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2500 అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమట్టాల కచ్చితంగా విద్యార్థులు అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నది భారత ప్రభుత్వ చీఫ్ విప్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం రోజున విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ఆనవాయితీగా మారింది అన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఓ పి సి వైస్ ప్రెసిడెంట్ ఎం మహిపాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

■ నిర్వహించిన, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్






**వీపనగండ్ల ఫిబ్రవరి 28 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టీబీ( క్షయ) వ్యాధి నిర్మూలన కోసం గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా టీబీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలో వంద రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అలాగే గురువారం మండల పరిధిలోని కల్వరాల పుల్గార్ చర్ల గ్రామాలలో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,టీబీ వ్యాధి లక్షణాలున్న రోగులను గుర్తించి వారికి అక్కడే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్షయ వ్యాధిని నిర్ధారించడానికి చర్మపరీక్ష,రక్త పరీక్ష, చాతి ఎక్స్-రే, మూత్ర పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధిని నిర్ధారించడం జరుగుతుందని అన్నారు. క్షయ వ్యాధి ఒక లక్షణాలు రోగి బలహీనత లేదా అలసటగా ఉండటం,రోజురోజుకు బరువు తగ్గటం, ఆకలి లేకపోవడం, జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం, గొంతు బొంగురు పోవడం, వంటి లక్షణాలు ఉంటాయని, ఇలాంటి లక్షణాలున్న ప్రతి ఒక్కరు వెంటనే వైద్యులను సంప్రదించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. టీబీ వ్యాధి ఉన్నవారు బహిరంగ ప్రదేశాల్లో తుమ్మటం,తగ్గటం, ఉమ్ము వేయటం చేయరాదని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని %శ్రీ%,వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యకమైన వాతావరణం ఉండాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల సలహాలు సూచనలతో మందులు వాడితే టీవీ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ శ్వేత,కరుణశ్రీ,హెల్త్ ఎజుకేటర్ కేశవులు, హెల్త్ అసిస్టెంట్స్ రాములు,జహంగీర్, ఏఎన్ఎంలు సునీత,శోభా,సునందన, టీబీ ప్రోగ్రామ్ సిబ్బంది ప్రవీణ్,రత్నం,ధర్మ, గోవిందు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫారెస్ట్ అధికారులపై దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 27 (నవభూమి):** మంచిర్యాల రేంజి భీమారం మండలంలోని దాంపూర్ బీట్ పరిదిలో అటవీ ప్రాంతంలోని వాగు నుండి మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తూ అడ్డువచ్చిన అటవీ బీట్ అధికారి గడికొప్పుల బాణేష్ పై బూరుగుపల్లి కి చెందిన భూక్యా రాజ్ కుమార్, అతని సోదరులు శ్రీనివాస్, బలరామ్ బందువులు భూక్యా అనిల్(డ్రైవర్ ), దేవ్, రాజేష్, దరావత్ వంశీ లతో కలిసి తమ విధులను ఆటంకం కలిగిస్తూ తమతో దురుసుగా ప్రవర్తించి, తమ ద్విచక్ర వాహనం పై ట్రాక్టర్ తో డీ కొట్టి దాడికి యత్నించి, బలవంతంగా ట్రాక్టర్ నీ తీసుకుని వెళ్లారని గురువారం పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై తెలిపారు.

## సకల చెడులను దహించి, మంచి మానవతా విలువలు పెంచి, మనిషిని మహనీయునిగా మలిచే మాసం రంజాన్ మాసం

**కొత్తగూడెం ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** ఆకలి బాధ అర్థం చేసుకుని, అన్నార్తుల ఆకలి తీర్చేలా చేసే మాసం. ఉపవాసాల మాసం, అదే అదే రంజాన్ మాసం. చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు, చెడు చేయకుండా నిలిపి ఉంచే మాసం ఉపవాసాల మాసం, అదే అదే రంజాన్ మాసం. సృష్టి కర్త ను ఎవరో తెలిపి, జీవిత పరమార్థం పరిచయం చేసిన మానవాళి మార్గదర్శి ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం ఉపవాసాల మాసం, అదే అదే రంజాన్ మాసం. సత్ సమాజ నిర్మాణానికి, సహన గుణం అలవర్చుకునేలా చేసే మాసం ఉపవాసాల మాసం. అదే అదే రంజాన్ మాసం. సకల జనులు సుఖ సంతోషాలతో, శాంతి సౌఖ్యాలతో సహజీవనం సాగించేలా చేసే మాసం. ఉపవాసాల మాసం. అదే అదే రంజాన్ మాసమని షేఖ్ అబ్దుల్ బాసిత్ కొత్తగూడెం సందేశమిచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం, ఓటింగ్ సరళిని పరిశీలించిన తహసిల్దార్

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 27:** ఖమ్మం-నల్గొండ-వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలో ప్రశాంతంగా జరిగిందని తహసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళని తాసిల్దార్ ఎస్సై వెంకటేష్ తో కలిసి గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 59 ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు. ఇటీవల ఒక ఉపాధ్యాయుడు మృతి చెందారు. 58 ఓట్లకు గాను 55 ఓట్లు(93.22%) పోలయ్యాయని తాసిల్దార్ తెలిపారు. పురుషులు 31, స్త్రీలు 24 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. యుటిఎఫ్ అభ్యర్థిగా నర్సిరెడ్డి రెండోసారి పోటీలో ఉండగా, పిఆర్ టియు అభ్యర్థిగా శ్రీపాల్ రెడ్డి, బిజెపి బలపరుస్తున్న పులి సర్వోత్తమరెడ్డి మరి కొంతమంది స్వతంత్రఅభ్యర్థులు రంగం లో ఉన్నారు. తమతమ యూనియన్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయాలని యుటిఎఫ్, పిఆర్ టియు మండల బాధ్యులు ఓటర్లను అభ్యర్థించారు. బిజెపి బలపరుస్తున్న సర్వోత్తమ రెడ్డికి ఓటు వేయాలని మండల బిజెపి నాయకులు అభ్యర్థించారు.





# కల్వరాల గ్రామంలో నూతన మజీద్ ప్రారంభం

- కల్వరాల గ్రామంలో నూతన మజీద్‌ను ప్రారంభించిన, రాష్ట్ర ముస్లిం మైనార్టీ చైర్మన్ ఒబెద్దుల కొత్వాల్, మజిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సర్దార్, మత పెద్దలు

**వీపనగండ్ల ఫిబ్రవరి 28 నవభూమి-** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో నూతన మజీద్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ముస్లిం మైనార్టీ రాష్ట్ర చైర్మన్ ఒబెద్దుల కొత్వాల్ ముస్లిం మైనార్టీ మత పెద్దల అలాగే మస్జిద్ కమిటీ సభ్యులు సమక్షంలో నూతన మజిదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ రాష్ట్ర చైర్మన్ ఒబెదుల కోత్వాల్ మాట్లాడుతూ,, కల్వరాల గ్రామంలో గతంలో శీతలవస్తు గా ఉన్న మజిదును పూర్తిగా కూలగొట్టి నూతన మజిదును ప్రారంభించినందుకు జామే మజిద్ కమిటీ సభ్యులకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మజిదుకు సహాయ సహకారాలు అంది ఎంబి నజీర్, ఎండి సర్దార్, ఎండి జావీద్, కమిటీ సభ్యులు తమ సహాయ సహకారాలతో 6 నెలలోనే నిర్మాణం పూర్తి చేసుకొని నూతన మజిదును ప్రారంభించుకోవడం గొప్ప విషయమని రాష్ట్ర చైర్మన్ అన్నారు. నూతన నిర్మించిన మజిదులో మత పెద్దల సమక్షంలో ఖురాన్ బైబిల్ చదివి ప్రార్థనలు చేసుకున్నారు. అలాగే జామే మజిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సర్దార్, ఎండి జావీద్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కల్వరాల గ్రామంలో గతంలో మజిదు పైకప్పు పూర్తిగా శీతలవస్తుగా ఉండడంతో పూర్తిగా తొలగించి , దాతల సహకారంతో నూతన మజీద్ ను నిర్మించుకోవడం జరిగింది. అలాగే మజిదుకు సహకరించిన రాష్ట్ర ముస్లిం మైనార్టీ చైర్మన్ ఒబేదుల్ల కొత్వలకు మరియు సహకరించిన, దాతలను ఘనంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు కమిటీ సభ్యులు తెలిపారు. మజీద్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పర్యవేక్షణ ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా సన్మానించిన మత పెద్దలు. ఈ కార్యక్రమంలో ఎండి గఫర్, ఎండి అఖిల్, ఎండి రషీద్, ఎండి ముజీబ్, ఎండి వాసిం, ఎండి రషీద్, మైనారిటీ మత పెద్దలు, జిల్లా నుండి ఆయా మండలాల గ్రామా మైనార్టీ యువకులు అధిక సంఖ్యలో భారీగా పాల్గొన్నారు









# దేశ అభివృద్ధికి సైన్స్ దిక్సూచి

- తరగతి గది ప్రయోగశాల కావాలి
- డీఈవో అబ్దుల్ ఘని








**వీపనగండ్ల ఫిబ్రవరి 28 నవభూమి-** తరగతిగది ప్రయోగశాలగా మారినప్పుడు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు దూసుకుపోతుందని, ప్రశ్నించడం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, తద్వారా నూతన ఆవిష్కరణలకు పునాది పడుతుందని వనపర్తి డిఇఓ అబ్దుల్ ఘని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పానగల్ మండలం తెల్లరేళ్లపల్లి గ్రామంలో లిటిల్ స్టార్ హై స్కూల్లో సైన్స్ మేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సైన్స్ మేలను తిలకించారు. దాదాపు 100కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీఈఓ అబ్దుల్ ఘని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి మేళాలు అన్ని పాఠశాలల్లో జరగాలని తెలియజేశారు. అంతకుముందు సైన్స్ మేళ కార్యక్రమాన్ని మండల ఎంఈఓ బి శ్రీనివాసులు మరియు ట్రస్మ రాష్ట్ర నాయకులు ప్రకాష్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ,,, విద్యార్థులు మెదడుకు పదును పెట్టాలని, సైన్స్ ద్వారా అనేక కొత్త ఆవిష్కరణలకు రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజాకవి జనజ్వాల మాట్లాడుతూ,,, సైన్సు పునాదుల పైననే వైజ్ఞానిక భారతదేశ నిర్మాణం అవుతుందని అన్నారు. దేశమంతా కుంభమేళాలు జరుగుతుంటే లిటిల్ స్టార్స్ లో సైన్స్ మేలా జరపడం ఇక్కడి విద్యార్థుల సామాజిక చైతన్యానికి తార్కాణం అని కొనియాడారు. అలాగే జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్ మాట్లాడుతూ, సైన్స్ అనే ఆయుధంతో మూఢనమ్మకాల వేళ్లను పెకిలివేయాలని , మానవ సమాజాన్ని మూఢాచారల జాడ్యం నుండి బయట పడగొట్టే బాధ్యత నేటి విద్యార్థులపైననే ఉందని తెలిపారు. అలాగేగంధం నాగరాజు మాట్లాడుతూ,,, సైన్స్ అనే గంధకంతో ఈ సమాజంలో కొత్త వెలుగులు ప్రసరింప చేయాలని , సైన్సును నమ్ముకున్న అనేక దేశాలు పురోగతిలో ఉన్నాయని గుర్తుకు చేశారు. ఈ సైన్స్ మేళ ను తిలకించేందుకు 8 పాఠశాలల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ విభాగం అధికారి శ్రీనివాసులు, లిటిల్ స్టార్ట్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ యాదవ్, కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, లిటిల్ స్టార్స్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జయరాజ్ ప్రకృతి సేవకు రిటైర్మెంట్ లేదు


- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్
- సింగరేణి భవన్‌లో ఘనంగా జయరాజ్ ఉద్యోగ విరమణ
- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, సినీ దర్శకులు నర్సింగరావు, సుద్దాల అశోక్ తేజ, వెన్నెల గద్దర్





**హైదరాబాద్ ఫిబ్రవరి 27 (తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్):** జయరాజ్ ఉద్యోగ పరంగా రిటైర్మెంట్ తీసుకున్నప్పటికీ, సమాజానిక, ప్రకృతి కి చేసే సేవకు రిటైర్మెంట్ కాలేదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ప్రజాకవి జయరాజ్ సింగరేణి సంస్థ లో ఉద్యోగ విరమణ గురువారం సింగరేణి భవన్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ జయరాజ్ నాకు ఎన్నో సంవత్సరాలుగా ఆత్మీయ మిత్రుడు, సోదర సమానులు, సమాజం యెడల మా ఇద్దరు భావాలు ఒకటే, కవిగా, సమాజ సేవకుడిగా ఒక అంబేద్కరిస్టుగా, ప్రకృతి ప్రేమికుడిగా ఆయన సమాజంలో మరింత మార్పు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

జయరాజు పదవి విరమణ సభకు తాను సింగరేణి భవన్ కి రావడం మరచిపోలేని రోజని అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను జయరాజు నా దృష్టికి తీసుకువచ్చారు, వాటిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేసేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. సింగరేణి ని ప్రైవేట్ పరం కానీయకుండా నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన జయరాజు దంపతులు, కుటుంబం సభ్యులతో శేష జీవితం ఆనందమయంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. మరో ముఖ్య అతిథి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జయరాజ్, తాను కొత్తగూడెం లో అనేక ఉద్యమాలలో కలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతిని పూర్తిగా ఆస్వాదించగలిగినవాడు మా తమ్ముడు జయరాజ్ అని అన్నారు. జయరాజ్ నాకు 30 ఏళ్లుగా స్నేహితుడు అయినందుకు నేను చాలా గర్వపడుతున్నానని, ఆయన నిర్వర్తిస్తున్న రంగాలలో మరింతగా సేవ చేయాలని కోరుకుంటున్నానని కూనంనేని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ జయరాజన్న నాకు తండ్రి సమానులు, నాన్న గద్దరన్నా దూరమయ్యాక, నాకు మొదటిసారి వచ్చిన అవకాశంతో తర్జనభర్జన పడుతున్నప్పుడు, అన్న నాకు ఫోన్ చేశారు. ధైర్యంగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని చెప్పారు. పార్లమెంటు బాటలో మనం ఉండాలని సూచించారు. నీకు అవకాశం వచ్చింది బిడ్డ, నువ్వు ముందుకెళ్లు నేనున్నానని నాకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి అవకాశం అప్పుడు కూడా నేను తీసుకోవాలా వద్దా అనే మీమాంశలో ఉన్నప్పుడు నీకు ఏది ఇచ్చినా వద్దనకని అన్నారు. అన్న శేష జీవితం మరింత ఆనందమయంగా సాగాలని కోరుకుంటున్నానని వెన్నెల అన్నారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ ప్రజాకవి, సామాజికవేత్త, రుద్రకవి ఒక మహాకవి, డాక్టర్ జయరాజు ఉద్యోగ విరమణతో పాటల ఆకాశంలో విహరించనున్నాడు.
కొండల్లో అక్షర దీపం వెలగాలి అన్నప్పుడే ఒక పెద్ద పాట దీపంలా ఒక వెలుగులో నా మనసులో నిలిచిపోయినటువంటి అవకాశం దొరికింది. అలా నాతో పాటు సినిమా పాటలు రాసినటువంటి నా పాట స్నేహితుడు, నా పాత స్నేహితుడు కుటుంబం మనిషి, ఇంకా అనేక విజయాలు పొందాలని కోరుకుంటున్నానని అన్నారు. మూడు విజయాలు పొందాలి ఒకటి కుటుంబం జయరాజు అన్న ప్రజల మనసులని ఎంతో గెలిచినాడు, కుటుంబంలో కూడా అంతే బాగా గెలిచినాడు, వాళ్ళ కొడుకు కోడలు పిల్లలు వాళ్ళందరూ ఇప్పటికీ పంచ ప్రాణంగా చూసుకుంటున్నారంటే ఆ ఇంటి కోడల్ని కూడా నేను అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించిన, సినీ డైరెక్టర్ బి నర్సింగరావు మాట్లాడుతూ జయరాజు కారణజన్ముడు అన్నారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలు ఆయన్ను రక్షించాయన్నారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ప్రపంచంలో ఆయన చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని తెలిపారు. సింగరేణి డైరెక్టర్ ఎస్ డి సుబానీ అద్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు రాములు, కార్మిక నేత బొజ్జా బిక్షమయ్య, ప్రముఖ హైకోర్టు న్యాయవాది కదిరే కృష్ణ, మరో గేయ రచయిత యశ్ పాల్, భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, కార్మిక నేతలు కెంగర్ల మల్లయ్య, సంపత్ కుమార్, కొత్తగూడెం లోని జయరాజు ప్రకృతి ఆశ్రమం కో – ఆర్డినేటర్ జి. సుగుణా రావు, టి. వెంకన్న, అర్జునరావు, భాస్కర్ లు జయరాజు దంపతులకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇంకా అనేక మంది అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, బంధు మిత్రులు పాల్గొన్నారు










## అల్వాల్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి ప్రత్యేక పూజలు - అన్నదానం







**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27 :** మహాశివరాత్రి జాగరణ చేసిన శివ భక్తులకు అన్న ప్రసాదన వితరణ గావించిన సురేష్ ఎలక్ట్రికల్ అండ్ సౌండ్ సిస్టం నిర్వాహకులు సురేష్ అండ్ రవి కుటుంబ సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయుట వలన ఎంతో సంతోషంగా ఉందని దేవుని ఆశీస్సులతో భక్తుల సహకారం తో నిర్విఘ్నంగా కొనసాగుతున్నదని అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అల్వాల్ లోతుకుంట శ్రీ విజయ గణపతి దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా లారీ అసోసియేషన్ వారిచే శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిపించారు. సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై నారు ఈ కార్యక్రమంలో బలవంత రెడ్డి, కన్నా, శేఖర్, నరహరి ,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శివుని ఆశీర్వాదం ఉండాలని పూజా కార్యక్రమాలు

### కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు చంపాపేట్ డివిజన్లోని దుర్గా నగర్ కాలనీలో పురాతన శివాలయం దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష బీరప్ప భాస్కరరావు గురు ప్రసాద్ మొదలగు భక్తులు దర్శించుకోవడం జరిగింది

